ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను.
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ గురువారం 30-10-2025 సంపుటి : 1 సంచిక :133 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

ఒప్పందంపై డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన

నెలల తరబడి చర్చలకు తెరపడనున్న వైనం



భారత్, అమెరికా మధ్య చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందంపై త్వరలోనే సంతకాలు జరగనున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. తన ఆసియా పర్యటనలో చివరిగా మిగతా 2లో

## భారత్‌తో లోతైన చర్చలే జరిపాం: చైనా

చైనా-భారత్ నడుమ సరిహద్దు సమస్య పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది.



చైనా-భారత్ నడుమ సరిహద్దు సమస్య పరిష్కారం దిశగా మరో కీలక అడుగు పడింది. ఇరు దేశాల సైన్యాలు ఈ మేరకు లోతైన చర్చలే జరిపినట్లు చైనా రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం అధికారికంగా ప్రకటించింది. మిగతా 2లో

## గాజాపై భీకర దాడికి నెతన్యాహూ ఆదేశం

గాజా ప్రాంతంపై భీకర దాడులు చేపట్టాలని సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తెలపగా, అలాగైతే బందీల మృతదేహాల అప్పగింత ఆలస్యమవుతుందని హమాస్ హెచ్చరించింది.



టెల్‌అవీవ్: గాజా ప్రాంతంపై భీకర దాడులు చేపట్టాలని సైన్యాన్ని ఆదేశించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తెలపగా, అలాగైతే బందీల మృతదేహాల అప్పగింత మిగతా 2లో

## జగన్ హయాంలో రాజకీయంగా లబ్ది పొందేందుకు జిల్లాలు పునర్విభజించారు




- గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలు పునర్విభజించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు.
- జగన్ హయాంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు జిల్లాలు పునర్విభజించారని ఆరోపించారు.
- ఎన్నికల ప్రచారంలో పరిపాలన సౌలభ్యం ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు.

నదుల ఉధృతిపై ప్రజలను అప్రమత్తం చేయండి

వర్షాల తర్వాత పారిశుద్ధ్యం, తాగునీటిపై దృష్టి పెట్టాలి

పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి వసతి,ఆహారం కొనసాగించాలని సూచన

మొంథా తుపాను ఏపీని వణికిస్తోంది. తుపాను తీరం దాటినప్పటికీ, దాని ప్రభావంతో పలు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి.

ఈ నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సహాయక చర్యలను ముమ్మరం చేయాలని, ప్రజలకు అండగా నిలవాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.

తుపాను పరిస్థితులపై పవన్ తన కార్యాలయ అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు.

ముఖ్యంగా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న డా.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లతో ఉప ముఖ్యమంత్రి పేషీ అధికారులు మాట్లాడారు.

ఈదురు గాలులు, కుండపోత వర్షాల కారణంగా జరిగిన నష్టంపై ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు

అనేక ప్రాంతాల్లో చెట్లు కూలిపోయి విద్యుత్ తీగలపై పడటం, స్తంభాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు వివరించారు.

## మొంథా తుపాన్ బాధితులకు

# ఉచిత రేషన్

### 'మొంథా' తుపానుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష

### ప్రభావిత జిల్లాల కలెక్టర్ల నుంచి వివరాల సేకరణ

### విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగవంతం చేయండి



ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం ఆ నిత్యవసర వస్తువులను సమకూర్చింది. బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం ( మత్స్యకారులు, చేనేత కార్మికులకు 50 కిలోలు), కిలో కందిపప్పు, లీటర్ పామాయిల్, కిలో ఉల్లిగడ్డలు, కిలో బంగాళాదుంపలు, కిలో చక్కెర అందించనున్నారు.

మొంథా తుపాను ఏపీని వణికిస్తోంది. తుపాను తీరం దాటినప్పటికీ, దాని ప్రభావంతో పలు జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని పరిస్థితిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మిగతా 2లో

## తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



- మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమతంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు.
- తుపాను ముప్పు తగ్గే వరకు ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు.
- తుపాను సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తోడుగా నిలవాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.

మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమతంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. తుపాను ముప్పు తగ్గే వరకు మిగతా 2లో

## నా మీద పెట్టిన కేసులో

# మీ మీద కూడా పెట్టాలి.

### బీఆర్ నాయుడు వచ్చాకే తిరుమల గోశాల నిర్వీర్యం

బీఆర్ నాయుడు టీటీడీ అధ్యక్షులు అయిన తర్వాత టీటీడీ ఆధ్వర్యంలో అతి గొప్పగా నిర్వహిస్తున్న గోషాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి.

గోశాలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలన్న ఆలోచన తప్పే కదా? అని భూమన ప్రశ్నించారు.



బీఆర్ నాయుడు టీటీడీ అధ్యక్షులు అయిన తర్వాత టీటీడీ ఆధ్వర్యంలో అతి గొప్పగా నిర్వహిస్తున్న మిగతా 2లో

## పోటీ పరీక్షల కోసం అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లు



గ్రామీణ యువత కోసం ఏర్పాటు: డిప్యూటీ సీఎం భట్టి

వచ్చే ఏడాది నుంచి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లు

దేశానికే ఆదర్శంగా తెలంగాణ విద్యారంగం

మధిర: తెలంగాణ రాష్ట్రం విద్యారంగంలో దేశానికే ఆదర్శంగా నిలిచేలా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, ఆయన ఆలోచనలకు అనుగుణంగా ఆర్థిక శాఖలో ప్రణాళి కలు రూపొందించి ముందుకు మిగతా 2లో

## మరో 48 గంటల పాటు

# అప్రమత్తంగా ఉండాలి

### త్వరగా ప్రాథమిక అంచనాలు ఇవ్వండి

అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం

మొంథా తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో మంత్రి లోకేశ్ సమీక్ష

తుపాను సహాయక చర్యలపై దృష్టిసారించిన మంత్రి

విద్యుత్ పునరుద్ధరణ, పంట నష్టం అంచనాపై ప్రత్యేక దృష్టి

బాధితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలని దిశానిర్దేశం



మొంథా తుపాను తీరం దాటిన నేపథ్యంలో, ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలపై మిగతా 2లో

## నిధుల డైవర్షన్ పై కేంద్రం సీరియస్ నిఘా



- కేంద్రం నుంచి మంజూరైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు డైవర్షన్ చేయడంపై కేంద్ర ప్రభుత్వ శాఖలు సీరియస్ గా నిఘా పెట్టాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.
- రాష్ట్రంలో నిధుల డైవర్షన్ కోసం ప్రయత్నిస్తున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిధులు మళ్లించిందని ఆరోపించారు మిగతా 2లో

వానలు పడకపోతే నీళ్లు వచ్చే పరిస్థితే లేదని స్పష్టం చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాకు ఆనుకుని ఉన్న కర్నాటకలో ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచుతున్నారని, దానిని ఆపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు.

జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కవిత మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు.

కర్నాటకలో ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా ఆపాలని సూచించారు.

ప్రాజెక్టు ఎత్తు పెరిగితే కృష్ణా కాలువలో క్రికెట్ మ్యాచ్ ఆడుకోవాలని చుక్క నీరు కూడా రాదని చెప్పారు.

తెలంగాణ ఉద్యమం సమయంలో జాగృతి అనేక కారక్రమాల్లో పాల్గొన్నట్టు తెలిపారు.

ప్రజల సహకారంతో జాగృతిని నిర్మించుకున్నామని దానిని కొనసాగిస్తున్నామని చెప్పారు.

భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. కానీ సామాజిక తెలంగాణ సాధనలో మాత్రం ఒక అడుగు వెనుకనే ఉన్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు.

## రేవంత్ రెడ్డి ఆల్మట్టి ఎత్తు

# పెంచడాన్ని ఆపాలి

### అలా అయితే కృష్ణా నదిలో క్రికెట్ ఆడుకోవడమే.

### రైతులు ఇబ్బంది పడతారు

### ఎట్టిపరిస్థితుల్లోనూ దానిని ఆపాలని చెప్పారు.

మహబూబ్‌నగర్ జిల్లాకు ఆనుకుని ఉన్న కర్నాటకలో ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచుతున్నారని, దానిని ఆపాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. మిగతా 2లో

అధికారం.. ఆత్మగౌరవం, సామాజిక తెలంగాణ నినాదంతో తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. విప్లవాత్మత చర్యల వల్ల సామాజిక తెలంగాణ సాధ్యమని స్పష్టం చేశారు. వివక్ష లేని సమాజం కోసం సామాజిక తెలంగాణ రావాలన్నారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా?.. బీజేపీలో ఉన్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు.



## ఫీల్డ్ లెవెల్‌లో హై అలెర్ట్‌గా ఉండాలి



- మొంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి.
- ఈ నేపథ్యంలోనే ఆర్ అండ్ బీ అధికారులు ఫీల్డ్ లెవెల్‌లో హై అలర్ట్‌గా ఉండాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

మొంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆర్ అండ్ బీ అధికారులు ఫీల్డ్ లెవెల్‌లో హై అలర్ట్‌గా ఉండాలని మిగతా 2లో

## త్వరలోనే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

దక్షిణ కొరియాలో ఉన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ తాజా ప్రకటనతో ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఒప్పందం ఖరారవడం ఇక లాంఛనమేనని తెలుస్తోంది.కొన్ని నెలలుగా ఈ ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం, ఇరు దేశాల మధ్య టారిఫ్‌లకు సంబంధించిన వివాదాల కారణంగా ఈ చర్చలు ముందుకు సాగలేదు. ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ.. "నేను భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకుంటున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ అంటే నాకు ఎంతో గౌరవం, ప్రేమ ఉన్నాయి. మా మధ్య గొప్ప సంబంధం ఉంది" అని పేర్కొన్నారు.భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను తగ్గించుకోవడానికి అంగీకరించడంతో, భారత వస్తువులపై విధిస్తున్న 50 శాతం టారిఫ్‌ను 16 శాతానికి తగ్గించడానికి అమెరికా ఒప్పుకున్నట్లు గతవారం వార్తలు వచ్చాయి. ట్రంప్, మోదీ మధ్య జరిగిన ఫోన్ సంభాషణ తర్వాత ఈ పురోగతి సాధ్యమైనట్లు సమాచారం. ఈ ఒప్పందంలో భాగంగా జన్యుమార్పిడి చేయని అమెరికన్ మొక్కజొన్న, సోయామీల్ దిగుమతులను పెంచేందుకు భారత్ అంగీకరించే అవకాశం ఉంది.

## భారత్‌తో లోతైన చర్చలే జరిపాం: చైనా

ఢిల్లీ వర్గాలు ఈ ప్రకటనను ధృవీకరించాల్సి ఉంది.పశ్చిమ సరిహద్దు ప్రాంతాల నిర్వహణపై కీలక చర్చలు జరిగాయని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. భవిష్యత్తులో సైనిక , దౌత్య మార్గాల ద్వారా చర్చలు కొనసాగించేందుకు ఇరు దేశాలు అంగీకరించినట్లు తెలిపింది. ఈ సమావేశం అక్టోబర్ 25వ తేదీన భారత వైపు ఉన్న ఒక నిర్దిష్ట సమావేశ స్థలంలో జరిగినట్లు తెలుస్తోంది. అయితే.. ఇదే తరహాలో జూలైలో కూడా లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ పరిసర ప్రాంతాల్లో పరిస్థితులపై చర్చలు జరిగాయి. చైనా ఈ చర్చలను కూడా "స్పష్టమైన"విగా పేర్కొంది. ఆ సమయంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ.. సరిహద్దు ప్రాంతాల్లో శాంతియుతంగా, సాధారణ పరిస్థితులు నెలకొన్నాయని.. ద్వైపాక్షిక సంబంధాలు క్రమంగా సాధారణ స్థితికి చేరుతున్నాయని తెలిపింది.2020లో గల్వాన్ లోయలో జరిగిన ఘర్షణలో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికులు మరణించిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి సైనిక మోహరింపుతో నాలుగేళ్ల పాటు ఉద్రిక్త పరిస్థితులే కొనసాగాయి. అయితే.. 2024 అక్టోబర్‌లో కుదిరిన ఒప్పందం తర్వాత ఇండియా-చైనా సంబంధాలు మెరుగవుతున్న సూచనలు కనిపించాయి. ఈలోపు.. భారత ప్రధాని నరేంద్ర మోదీ , చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య తియాంజిన్‌లో షాంగై సమ్మిట్ సందర్భంగా చారిత్రక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో, "భారత్-చైనా ప్రత్యర్థులు కాదు, భాగస్వాములు" అని ఇరు దేశాధినేతలు స్పష్టం చేశారు. సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని కాపాడుకోవడం, పరస్పర గౌరవం, సహకారం అందించుకోవడంపై రెండు దేశాలు అంగీకరించాయని ఆ సందర్భంలో మోదీ తెలిపారు. ఈ భేటీ వేదికగా.. వాణిజ్య, పౌరవిమానయాన, పెట్టుబడుల పరంగా పరస్పర సహకారం పెంచేందుకు 12 అంశాలపై అవగాహన ఏర్పడింది.అయితే ఈ ఒప్పందాల తర్వాత సరిహద్దు ఉద్రిక్తతలు చల్లారతాయని భావించినప్పటికీ.. అలాంటిదేం కనిపించేదు. ప్రస్తుతం.. తూర్పు లడాఖ్‌లో ౹ాూజ వెంబడి ఇరు దేశాలు సుమారు 50,000%-%60,000 సైనికులను మోహరించాయి. అయితే తాజా చర్చల పురోగతితో ఈ పరిస్థితిలో మార్పు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## గాజాపై భీకర దాడికి నెతన్యాహూ ఆదేశం

ఆలస్యమవుతుందని హమాస్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 10న అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అమలు ప్రశ్నార్థకంగా మారింది. దక్షిణ గాజాలోని రఫాలో తమ బలగాలపై హమాస్ మంగళవారం కాల్పులు జరిపిందని ఇజ్రాయెల్ ఆరోపించింది. అంతేకాకుండా, ఇప్పటికే స్వాధీనం చేసుకున్న బందీ అవశేషాలను మళ్లీ అప్పగించిందంటూ హమాస్‌ను తప్పుబట్టింది. ఒప్పందాన్ని హమాస్ ఉల్లంఘించిందని స్పష్టమవుతోందని, బదులుగా గాజాపై భీకర దాడులు చేపట్టాలని ప్రధాని నెతన్యాహూ ఆదేశించారు. అయితే, నెతన్యాహూ హెచ్చరిక కారణంగా మంగళవారం దొరికిన మరో బందీ మృతదేహాన్ని అప్పగింత ఆలస్యమవుతుందని హమాస్ తెలిపింది. ఇప్పటికీ 13 మంది బందీల మృతదేహాలు హమాస్ వద్ద ఉన్నట్లు అంచనా.

## జగన్ హయాంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు జిల్లాలు పునర్విభజించారు

గత వైసీపీ ప్రభుత్వం అశాస్త్రీయంగా జిల్లాలు పునర్విభజించారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శలు చేశారు. జగన్ హయాంలో రాజకీయంగా లబ్ధి పొందేందుకు జిల్లాలు పునర్విభజించారని ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో పరిపాలన సౌలభ్యం ఉండేలా చర్యలు తీసుకున్నామని చెప్పుకొచ్చారు. పరిపాలన సక్రమంగా జరిగేలా జిల్లాలు పునర్విభజలో మార్పులు, చేర్పులు చేశామని స్పష్టం చేశారు. సోమవారం లేదా మంగళవారం మరోసారి భేటీ అయ్యి తుది నివేదిక సిద్ధం చేసి సీఎం చంద్రబాబుకి ఇస్తామని పేర్కొన్నారు మంత్రి అనగాని సత్యప్రసాద్.జిల్లాల పునర్వ్యవస్థీకరణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కేబినెట్ సబ్ కమిటీ ఇవాళ(బుధవారం) ఏపీ సచివాలయంలో సమావేశం అయింది. ఈ సమావేశానికి మంత్రులు నారాయణ, వంగలపూడి అనిత, నాదెండ్ల మనోహర్, అనగాని సత్య ప్రసాద్, నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. సీఎం చంద్రబాబుతో నిన్న(మంగళవారం) మంత్రి వర్గ ఉపసంఘం సమావేశమైంది. సీఎం చంద్రబాబు ఇచ్చిన సూచనలపై అధికారులతో మంత్రులు చర్చిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి అనగాని సత్యప్రసాద్.

## తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రతి ఒక్కరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని కోరారు.తుపాను సహాయ, పునరావాస చర్యల్లో ప్రజలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తోడుగా నిలవాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ఒక స్పష్టమైన తేడా ఉంది. చంద్రబాబు దాదాపు రోజు ఎక్కడో చోట ఉపన్యాసం ఇస్తుంటారు. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా ఆయన అలవాటు అది. ఆయన ఏ ఆరోపణ అయినా ఆధారాలతో నిమిత్తం లేకుండా చేయగలరు. కాని జగన్ అందుకు పూర్తి భిన్నంగానే ఉంటారు. రోజూ మీడియాలో కనిపించాలన్న తాపత్రయం వైఎస్ జగన్‌కు ఉండదు. పక్షానికో, నెలకో మీడియాతో మాట్లాడినా లేదంటే ఏదైనా కార్యక్రమంలో పాల్గొన్నా.. ఆ సందర్భంగా ఏమి చెప్పదలిచినా అత్యధిక శాతం ఆధారాలతో సహా తన వాదన వినిపిస్తారు. జగన్ చెప్పే విషయాలను ఖండించలేక తెలుగుదేశం పార్టీ నేతలు ఏవేవో ఇతర పిచ్చి విమర్శలు చేస్తుంటారు. మొత్తం అంశాన్ని డైవర్ట్ చేయాలని తాపత్రయపడుతుంటారు. ఇది గత ఏడాదిన్నరగా సాగుతున్న వ్యవహారమే!. కొద్ది రోజుల క్రితం జగన్ మీడియా సమావేశంపెట్టి కొన్ని అంశాలపై సమగ్రంగా మాట్లాడారు. ఆ సందర్భంలో విశాఖపట్నంలో ఏర్పాటు చేయతలపెట్టిన గూగుల్ డాటా సెంటర్.. దాని మూలం ఎక్కడ నుంచి వచ్చింది?

## నిధుల డైవర్షన్ పై కేంద్రం సీరియస్ నిఘా

కేంద్రం నుంచి మంజూరైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు డైవర్షన్ చేయడంపై కేంద్ర ప్రభుత్వ శాఖలు సీరియస్ గా నిఘా పెట్టాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.రాష్ట్రంలో నిధుల డైవర్షన్ కోసం ప్రయత్నిస్తున్నారని గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిధులు మళ్లించిందని ఆరోపించారు. ఇవాళ కరీంనగర్, రాజన్న సిరిసిల్లా జిల్లాల దిశా(డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) మీటింగ్?లో ఆయన పాల్గొని మాట్లాడారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని నిధుల మళ్లింపుల విషయంలో అన్ని రాష్ట్రాలతో కేంద్రం సమన్వయం చేసుకుంటోందన్నారు. అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను రెండు కళ్ళుగా భావించాలని, ఒంటి కన్నుతో చూస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.కేంద్రం, రాష్ట్రం పథకాలను ప్రజల కోసం తీసుకువస్తాయని వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. అధికారులు కష్టపడితేనే పథకాలు విజయవంతం అవుతాయన్నారు. నాయకుల కోసం, పోస్టింగ్, ప్రమోషన్ల కోసం అధికారులు పని చేస్తే అభివృద్ధి జరగదన్నారు. తాను ఎంపీ అయ్యాక కరీంనగర్ కు అనేక కేంద్ర పథకాల నిధులు తీసుకువచ్చానని చెప్పారు. సీఎస్ఆర్ నిధుల కింద కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో విద్యార్థినులకు సైకిళ్లు అందజేశామన్నారు.

## ఫీల్డ్ లెవెల్‌లో హై అలెర్ట్‌గా ఉండాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.అత్యవసరం అయితేనే తప్ప.. అధికారులెవరూ సెలవుపై వెళ్లొద్దని సూచించారు. మాన్సూన్ సీజన్‌లో ఎలాగైతే ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామో.. భారీ వర్షాలు కురుస్తుండటం అదే స్ఫూర్తితో పని చేయాలన్నారు.ప్రజలను అప్రమత్తం చేయడానికి పోలీసు, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, పీఆర్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. కాజ్ వేలు, కల్వర్టులు వద్ద ప్రమాద హెచ్చరికలతో కూడా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఆర్ అండ్ బీ ప్రధాన కార్యాలయంలో కంట్రోల్ సెంటర్ అన్ని జిల్లాలతో అనుసంధానం చేయాలని అధికారులకు సూచించారు. ఎమర్జెన్సీ అయితేనే ప్రజలు రోడ్లపైకి రావాలి.. అధికారులు సూచించే జాగ్రత్తలు పాటించాలని మంత్రి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## పెండింగ్‌లో రిజిస్ట్రేషన్‌లు: మంత్రి నారాయణ

ఇంకా 991 మంది రైతులకు 719 ఎకరాలు మాత్రమే ప్లాట్‌లు కేటాయించాల్సి ఉందని తెలిపారు. రిటర్నబుల్ ప్లాట్‌లలో ఇంకా 2501 మందికి 8441 ప్లాట్‌లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని వివరించారు. వివిధ కారణాలతో రిజిస్ట్రేషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. రైతులతో మాట్లాడి పెండింగ్ రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రాబోయే నాలుగు నెలల్లో ప్లాట్‌ల కేటాయింపు, రిజిస్ట్రేషన్‌లు మొత్తం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యలతో 484 మంది రైతులకు 3.15 కోట్ల కౌలు చెల్లింపులు పెండింగ్ ఉందని వివరించారు. రైతులకు అవాస్తవాలు చెప్పి గందరగోళానికి గురి చేయొద్దని కోరారు మంత్రి నారాయణ.

## మొంథా తుపాన్ బాధితులకు ఉచిత రేషన్

యంత్రాంగం ఆ నిత్యవసర వస్తువులను సమకూర్చింది. బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం ( మత్స్యకారులు, చేనేత కార్మికులకు 50 కిలోలు), కిలో కందిపప్పు, లీటర్ పామాయిల్, కిలో ఉల్లిగడ్డలు, కిలో బంగాళాదుంపలు, కిలో చక్కెర అందించనున్నారు. తెలుసుకుని, వారికి దిశానిర్దేశం చేశారు.వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాను ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్‌లో గోల్కొండ ఎక్స్‌ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్‌లో కోణార్క్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.తుపాను ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు.రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తుపాను ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి గారు చెప్పారు.వైద్యారోగ్య శాఖ తగినంత మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశునష్టం చోటుచేసుకోకుండా శాఖలు జాగ్రత్తలు వహించాలన్నారు.రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని ఆదేశించారు.ప్రపంచ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ నగరాన్ని వేదికగా నిలపడమే తన సంకల్పమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ మైదానంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, ఐటీ, ఫార్మా రంగాల మాదిరిగానే సినీ పరిశ్రమకు కూడా ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. సినీ పరిశ్రమ తనకు అండగా నిలిస్తే హాలీవుడ్‌ను సైతం హైదరాబాద్‌కు తీసుకువచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.హాలీవుడ్ చిత్రాల చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీతో పాటు హైదరాబాద్‌లో జరిగేలా చూస్తానని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికుల కష్టాలు తనకు తెలియవనే భావన ఎవరికీ వద్దని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడుస్తున్నా సినిమా అవార్డులు ఇవ్వలేదని, అందుకే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గద్దర్ పేరు మీద అవార్డులను ప్రవేశపెట్టామని ఆయన గుర్తు చేశారు.ఫ్యూచర్ సిటీలో సినిమా పరిశ్రమకు ప్రాధాన్యత కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. సినీ కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాలలను నిర్మించి, ఉచితంగా విద్యను అందిస్తామని ప్రకటించారు. నర్సరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్యతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం కూడా అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.సినీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి, ప్రభుత్వం తరపున రూ. 10 కోట్లు డిపాజిట్ చేస్తామని ఆయన వెల్లడించారు. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చే అదనపు ఆదాయంలో 20 శాతం కార్మికులకు ఇవ్వాలని సూచించారు. కార్మికులకు లాభాల్లో 20 శాతం వాటా ఇస్తేనే టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు కూడా అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.మొంథా తుపాను ప్రభావంపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను బుధవారం ఆరా తీశారు.వరి కోతల సమయం కావడం, పలుచోట్ల కళ్లాల్లో ధాన్యం ఉన్న నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డి ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని ఆపాలి

జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కవిత మహబూబ్‌నగర్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కర్నాటకలో ఉన్నది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అని రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టు ఎత్తు పెంచకుండా ఆపాలని సూచించారు.ప్రాజెక్టు ఎత్తు పెరిగితే కృష్ణా కాలువలో క్రికెట్ మ్యాచ్ ఆడుకోవాలని చుక్క నీరు కూడా రాదని చెప్పారు. రైతులు ఇబ్బంది పడతారని అన్నారు. వానలు పడకపోతే నీళ్లు వచ్చే పరిస్థితే లేదని స్పష్టం చేశారు. ఎట్టిపరిస్థితుల్లోనూ దానిని ఆపాలని చెప్పారు. తెలంగాణ ఉద్యమం సమయంలో జాగృతి అనేక కారక్రమాల్లో పాల్గొన్నట్టు తెలిపారు. ప్రజల సహకారంతో జాగృతిని నిర్మించుకున్నామని దానిని కొనసాగిస్తున్నామని చెప్పారు.భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. కానీ సామాజిక తెలంగాణ సాధనలో మాత్రం ఒక అడుగు వెనుకనే ఉన్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. జాగృతి జనం బాట పేరిట చేపట్టిన పాదయాత్రలో భాగంగా బుధవారం మహబూబ్ నగర్‌లో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. సామాన్యులకు కనీస వైద్యం అందించ లేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు మంజూరు చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువులు వదిలి ఇంటి వద్దే ఉంటున్నారని చెప్పారు. భూమి కోసం.. భుక్తి కోసం.. విముక్తి కోసం చేసిన ఉద్యమం విజయవంతమైందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో జాగృతి సంస్థ కీలక పాత్ర పోషించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం ఆసుపత్రులు, గురుకులాలను నడిపే స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం లేదని విమర్శించారు. అధికారంలో అందరికీ వాటా దక్కాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ స్థానిక సంస్థ ఎన్నికల్లో వర్తిస్తుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల పరిస్థితి తేలడం లేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముస్లిం, లంబాడీలు లేని మొట్టమొదటి కేబినెట్ ఇదంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు.ఆత్మగౌరవం కలిగిన అధికారం కావాలని కవిత ఆకాంక్షించారు. అధికారం.. ఆత్మగౌరవం, సామాజిక తెలంగాణ నినాదంతో తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. విప్లవాత్మత చర్యల వల్ల సామాజిక తెలంగాణ సాధ్యమని స్పష్టం చేశారు. వివక్ష లేని సమాజం కోసం సామాజిక తెలంగాణ రావాలన్నారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా?.. బీజేపీలో ఉన్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు.పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకం పనులు ఆలస్యం వల్ల పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ఆ నీటిని తరలించుకు పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి ప్రాజెక్ట్ ఎత్తు పెంచితే పాలమూరు జిల్లాలోని కృష్ణానదిలో క్రికెట్ ఆడుకోవల్సిందేనంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే ఆల్మట్టి ఎత్తును అడ్డుకునేందుకు ప్రయత్నించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత సూచించారు.రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. తేమ ఎంత ఉన్నా.. పత్తి, వడ్లు, ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. అందుకోసం అన్ని రాజకీయ పార్టీల బృందాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లాలని డిమాండ్ చేశారు.

## నా మీద పెట్టిన కేసులో మీ మీద కూడా పెట్టాలి.

గోశాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి. గోశాలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలన్న ఆలోచన తప్పే కదా? అని భూమన ప్రశ్నించారు.టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో మీడియాతో మాట్లాడుతూ..'గోశాల నిర్వహణ సరిగ్గా లేదు అనే విషయం బోర్డు దృష్టికి వచ్చిందని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడే స్వయంగా చెప్పారు. గోశాల నిర్వహణకు ప్రత్యేక కమిటీని వేసి స్వచ్ఛంద సేవా సంస్థలకు ఇచ్చే ఆలోచన ఉందన్నారు. వచ్చే బోర్డు సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటామంటున్నారు. సరిగ్గా ఏప్రిల్ నెలలో నేను గోశాల నిర్వహణపై, గోవుల మరణాలు జరుగుతున్నాయని చెప్పాను. దానికి నా మీద కేసులు పెట్టారు.అందుకు బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డిని నాపై ఉసిగొల్పారు. గోశాలపై వ్యాఖ్యలు చేసిన మీకు కూడా ఈ కేసులే వర్తిస్తాయి. నా మీద పెట్టిన కేసులో మీ మీద కూడా పెట్టాలి. దాదాపు 70ఏళ్ల టీటీడీ ఆధ్వర్యంలో అతి గొప్పగా నిర్వహిస్తున్న గోశాలను బీఆర్ నాయుడు టీటీడీ అధ్యక్షులు అయిన తర్వాత నిర్వీర్యం చేస్తున్నారు. గోశాల నిర్వహణను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలనే ఆలోచనే తప్పే కదా?. మీ హయాంలో మీరు వైకుంఠ ఏకాదశి నిర్వహణను సరిగ్గా చేయలేరు, గోశాలను సరిగ్గా నిర్వహించలేరు. తిరుమలలో ఏం జరుగుతుందో యావత్ ప్రపంచానికి నా ద్వారా కూడా తెలియజేస్తున్నాను. దానికి మీరు పెట్టిన కేసులన్నీ కూడా నన్ను భయపెట్టడానికి పెట్టినవే తప్ప మరొకటి కాదు. ఇలాంటి తప్పులు ఎన్ని మీరు చేసినా ఆ తప్పుల్ని ఎత్తి చూపటమే ఒక పూర్వ అధ్యక్షునిగా నా బాధ్యత. తిరుమలలో జరుగుతున్న ప్రతీ విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూనే ఉంటాను అని వ్యాఖ్యలు చేశారు.టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిపై మాజీ చైర్మన్, వైసీపీ అధినేత భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ఆయన చైర్మన్ పదవి స్వీకరించినప్పటి నుంచి గోశాలలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. గోశాలను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలన్న ఆలోచన తప్పే కదా అని ప్రశ్నించారు.గోశాల నిర్వహణ సరిగ్గా లేదు అనే విషయం బోర్డు దృష్టికి వచ్చింది అని టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడు స్వయంగా చెప్పారని భూమన కరుణాకర్ రెడ్డి గుర్తుచేశారు. గోశాల నిర్వహణకు ప్రత్యేక కమిటీని వేసి నిపుణుల కమిటీని వేసి గోశాలను స్వచ్ఛంద సేవా సంస్థలకు ఎవరికైనా సంస్థలకు ఇచ్చేటువంటి ఆలోచన ఉందన్నారని తెలిపారు. వచ్చే బోర్డు సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని అన్నారని చెప్పారు.సరిగ్గా ఏప్రిల్ నెలలో నేను గోశాల నిర్వహణ సరిగ్గా లేనందువలన గోవులకు అపాయకరమైనటువంటి పరిస్థితి వచ్చిందని.. గోవుల మరణాలు జరిగాయని చెప్పాను కదా అని ఈ సందర్భంగా బీఆర్ నాయుడికి భూమన కరుణాకర్ రెడ్డి గుర్తుచేశారు. బోర్డు సభ్యుడు భానుప్రకాశ్ రెడ్డిని తనపై ఉసిగొల్పి గోవుల మరణం నేను ప్రకటించడం కారణంగా మత విద్వేషాలను, హిందూ ధార్మికతను దెబ్బతీస్తున్నానని, మతవిద్వేషాలను రెచ్చగొడుతున్నాడు అని నామీద అనేక సెక్షన్లతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. కేసు రిజిస్టర్ కూడా చేశారని.. దానిపై విచారణకు కూడా హాజరయ్యానని పేర్కొన్నారు. నిన్న ప్రెస్‌మీట్‌లో బహిరంగంగా మీరు కూడా గోశాల నిర్వహణ సరిగ్గా లేదని అన్నారు కాబట్టి.. నా మీద ఏ సెక్షన్లతో కేసులు పెట్టారో.. అవే సెక్షన్లు మీకు కూడా వస్తాయని బీఆర్ నాయుడిని ఉద్దేశించి అన్నారు.గోశాల సంరక్షణ బాధ్యత సరిగ్గా లేదు అని చెప్పిన దానికి నామీద అనేక నిందారోపణలు వేశారని బీఆర్ నాయుడు అన్నారు. నన్ను గోశాలకు రానివ్వకుండా 8 మంది శాసనసభ్యులతో అక్కడ పెద్ద ఎత్తున రాద్ధాంతం చేయించి పాలకమండలి సభ్యులు కూడా అక్కడ ఉన్నారని తెలిపారు. నేను గతంలో చెప్పిందే బీఆర్ నాయుడు నిన్న మీడియా సమావేశంలో చెప్పారని అన్నారు.దాదాపు 70ఏళ్లుగా టీటీడీ ఆధ్వర్యంలో అతి గొప్పగా నిర్వహిస్తున్న గోశాల బీఆర్ నాయుడు టీటీడీ చైర్మన్ అయిన తర్వాత నిర్వీర్యం అయిపోయిందని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. దీన్ని ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వాలా అన్నటువంటి ఆలోచన రావటం కూడా తప్పే కదా అని ప్రశ్నించారు. మీ హయాంలో మీరు వైకుంఠ ఏకాదశి నిర్వహణను సరిగ్గా చేయలేరని.. గోశాలను సరిగ్గా నిర్వహించలేరని విమర్శించారు. అంటే మీ పాలకమండలి నిర్వాహంలో మీరు ఏ విషయాన్ని కూడా సమర్థవంతంగా చేయలేరని అన్నారు. ఒక వాస్తవాన్ని ప్రజలకు తెలియజేయాలనే ఆరోజు ప్రయత్నించానని భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. కానీ నా మీద అకారణంగా అనేక సెక్షన్లతో కేసులు పెట్టారని మండిపడ్డారు.

## మరో 48 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. తుపాను అనంతర పరిస్థితులపై విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో హోంమంత్రి అనిత, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఆర్టీజీఎస్ సెక్రటరీ కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు. తుపాను నష్టం, సహాయక చర్యలపై లోకేశ్ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "రాబోయే 48 గంటల పాటు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి. తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని గృహాలు, వాణిజ్య సముదాయాలకు వందశాతం విద్యుత్ సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలి. భారీ వర్షాల కారణంగా రహదారులపై పేరుకుపోయిన మట్టి, బురదను తొలగించేందుకు అగ్నిమాపక శాఖ చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు.పంట నష్టం అంచనాలను వెంటనే రూపొందించాలని, దెబ్బతిన్న పంటలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని లోకేశ్ సూచించారు. మొంథా తీవ్ర తుపాను కారణంగా సంభవించిన ప్రాణ నష్టం, దెబ్బతిన్న నిర్మాణాలపై పూర్తి నివేదిక అందించాలని కోరారు. వర్షాల ధాటికి దెబ్బతిన్న వంతెనలు, కల్వర్టులను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చెరువులు, కుంటలు, కాలువ గట్లను పటిష్టపరిచేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.ముంపు ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. "అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. పాముకాటుకు ఉపయోగించే యాంటీ వీనం ఔషధాలను అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచాలి. ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. తుపాను బాధితులు, మత్స్యకారులకు అవసరమైన నిత్యావసర సరకులను వెంటనే పంపిణీ చేయాలి" అని లోకేశ్ అధికారులను ఆదేశించారు.రాష్ట్రంపై మొంథా తుపాను ప్రభావం పడింది. దీంతో పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు పడుతున్నాయి. ఈ మేరకు పలుచోట్ల వరదలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. వివిధ జిల్లాల్లో మొంథా తుఫాను తీవ్రత, ఇప్పటివరకు జరిగిన నష్టంపై ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష నిర్వహించారు మొంథా తుఫాను వల్ల కలిగిన నష్టంపై ప్రాథమిక అంచనాలు త్వరితగతిన రూపొందించాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణపై అధికారులను ఆరా తీశారు. ప్రధానంగా కోనసీమ, కృష్ణా, బాపట్ల, ఎన్టీఆర్, ప్రకాశం జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం కలిగిందని వివరించారు. ముంపు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పార్టీ బాధితులకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు.

## పోటీ పరీక్షల కోసం అంబేడ్కర్ నాలెడ్జ్ సెంటర్లు

సాగుతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఖమ్మం జిల్లా మధి రలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం భట్టి మీడియాతో మాట్లాడుతూ.. గ్రామీణ యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పట్టణాలకు వెళ్లకుండా నియోజకవర్గ కేంద్రాల్లోనే అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సెంటర్లలో మెటీరియల్‌తోపాటు డిజిటల్ లైబ్రరీ అందుబాటులో ఉంటుందన్నారు. రాష్ట్రం, దేశంలో నిష్ణాతులైన అధ్యాపకులతో ఆన్‌లైన్ బోధన ఉంటుందని చెప్పారు. తొలి విడతగా ఖమ్మం జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో వీటిని ప్రారంభించేలా ప్రతిపాదనలు సిద్ధమైనట్లు తెలిపారు.

### శరవేగంగా నిర్మాణం

విద్యావ్యవస్థలో గేమ్ చేంజర్‌గా నిలిచే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తామని, ఇప్పటికే నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని భట్టి తెలిపారు. విద్యార్థులు పోషకాహార లోపంతో ఇబ్బంది పడొద్దనే భావనతో సీఎం రేవంత్‌రెడ్డి వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం అందించాలని నిర్ణయించగా, ఆర్థిక శాఖ ప్రణాళికలు రూపొందిస్తోందని చెప్పారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, పాలిటెక్నిక్ కళాశాలల్లో అవసరమైన వసతులు కల్పించి ఇంజనీరింగ్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తామని వెల్లడించారు. అంతేకాక ప్రతీ మండలంలో పదేసి గ్రామాలకు ఒకటి చొప్పునమూడు ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి దశలవారీగా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం సీఎస్ఆర్ నిధుల ద్వారా స్థానికంగా అధికారులు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నికోలస్, ఇంటర్మీడియెట్ విద్య కార్యదర్శి ఆదిత్య భాస్కర్, ఈడబ్ల్యూఐఎస్ ఐడీ ఎండీ గణపతిరెడ్డి, ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.

### ఎన్పీడీసీఎల్‌కు రెండు ఐఎస్ఓ సర్టిఫికెట్లు

మధిర: అత్యంత ప్రతిష్టాత్మకమైన రెండు ఐ ఎస్ఓ సర్టిఫికెట్లు టీజీ ఎన్పీడీసీఎల్‌కు దక్కా యి. ఖమ్మం జిల్లా మధిరలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు హాజరైన ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఈ సర్టిఫికెట్లను ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డికి అందజేశారు. విద్యుత్ పంపిణీ కార్యకలాపాలు, సబ్‌స్టేషన్ల నిర్వహణ, నిర్మాణాల్లో అత్యుత్తమ నాణ్యతకు గుర్తింపుగా ఐఎస్ఓ 9001:2015 క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్ సర్టిఫికెట్ దక్కిందని భట్టి తెలిపారు. అలాగే, ఉద్యోగుల భద్రతకు తీసుకుంటున్న సురక్షా ప్రమాణా లను గుర్తిస్తూ ఐఎస్ఓ 45001:2018 ఆక్యుపే షనల్ హెల్త్ అండ్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సర్టిఫికె ట్ జారీ అయిందన్నారు. ఈ సర్టిఫికెట్లను హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ జారీ చేయగా, తెలంగాణలో మొదటిసారి ఎన్పీడీసీఎల్ సంస్థకు దక్కడం విద్యుత్ రంగంలో మైలురాయిగా నిలుస్తుందని భట్టి తెలిపారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల పక్కన నిలిచిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 29, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : రంజిత్**

మొంథా తుఫాన్ ప్రభావంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మంగళవారం అబ్బాభట్లపల్లి అరుంధతి వాడా, ముళ్లపూడి ఎస్టీ కాలనీ, పోలి ఎస్టీ కాలనీలలో పర్యటించి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వర్షం కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తుఫాన్ కారణంగా పంట నష్టం చవిచూసిన రైతులకు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. గత 15 రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల కాలుషిత నీరు తాగడం కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు.ముళ్లపూడి ఎస్టీ కాలనీ జల దిగ్బంధనంలో చిక్కుకుందని, అక్కడి ప్రజలకు నిత్యావసర సరుకులు పంపించాలని డిమాండ్ చేశారు. గత ఐదు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు త్రాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని విద్యుత్ శాఖను కోరారు.ఈ పర్యటనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్రి హేమభూషణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రైతు విభాగం ప్రధాన కార్యదర్శి వయ్యాల మనోహర్ రెడ్డి, వాలంటీర్ విభాగం అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తుఫాను వరద బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

- ట్రాక్టర్ పై వెళ్లి వరద బాధితులు పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- గత ప్రభుత్వ తప్పుడు నిర్ణయాల వలన జగనన్న కాలనీలో ప్రజలకు ఈ దుస్థితి
- ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడే ఇక్కడ ఇళ్ల స్థలాలు ఇవ్వటం సరికాదని ఖండించాను..

**కందుకూరు : గాయత్రి వార్తలు:**

పట్టణంలోని మహాదేవపురం వద్ద గల జగనన్న కాలనీలో మెంథా తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కాలనీ వెళ్ళ రోడ్డుపై నీరు ఎక్కువగా ప్రవహిస్తునందువలన రాకపోకలకు ఇబ్బందిగా ఉందని తెలుసుకుని అక్కడకు ట్రాక్టర్ల పై అధికారులు మరియు టిడిపి నాయకులు కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించి వరద బాధితులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని అధికారులు ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎవరు అధైర్య పడవద్దని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వరద బాధితుల సహాయం చేయడానికి ఎంత మొత్తం లోనైనా నిధులు ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉందని తెలిపారు.. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరద బాధితులకు భరోసా ఇచ్చారు.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను తుఫాన్ పునరావాస కేంద్రాలకు చేర్చి వారికి మూడు పూటలా భోజనం, ఏర్పాటు చేశామని తెలియజేశారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు పరిపాలన అనుభవంతో అధికారులను ఎప్పటికప్పుడు రియల్ టైమ్ మానిటరింగ్ గవర్నెన్స్ ద్వారా ఆదేశాలిస్తూ రాష్ట్రంలో ఎక్కడా కూడా ఎక్కువ మొత్తంలో నష్టం జరగకుండా చూసుకున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వలనే నేడు జగనన్న కాలనీ ప్రజలకు ఈ పరిస్థితులు ఎదురయ్యాయని, ఇది పట్టణంలోని అతి లోతట్టు ప్రాంతమని తెలిసికూడా ఇక్కడ ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారిని నేడు వరదల్లో ముంచేస్తుంది గత ప్రభుత్వమేనని, ఆనాడు ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడే ఈ కాలనీ అనేకసార్లు సందర్శించి ఇక్కడ ప్రజలకు పట్టాలు ఇవ్వటం అనాలోచిత నిర్ణయం అని తెలిపానని, కానీ నాటి వైసిపి నాయకులు తమ జేబులు నింపుకోవడానికి మాత్రమే ఈ జగనన్న కాలనీ ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, తహసిల్దార్ లావణ్య పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు మరియు ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు..

## శ్రీకాళహస్తి గుడికి రెవెన్యూ ఎండోమెంట్ సెక్రటరీ హరి జవహర్ లాల్ రాక



**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం బుధవారం రెవెన్యూ ఎండోమెంట్స్ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ ఆలయానికి రావడం జరిగినది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అయిన కొట్టే సాయి ప్రసాద్ స్వాగతం పలికారు. చైర్మన్ దగ్గరుండి ఆయనకు ఆలయంలో జరిగే గోపూజ సుప్రభాతం, శ్రీ స్వామి అమ్మవారి అభిషేకం వంటి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, పర్యవేక్షకులు నాగభూషణం, రవి, ఇన్స్పెక్టర్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ష ప్రభావంతో నష్టపోయిన బాధితులను ఎన్డీఏ కూటమి అండ.. శాసనసభ్యులు ఉగ్ర









- కనిగిరి నియోజకవర్గం లో పర్యటించిన ఎమ్మెల్యే ఉగ్ర శాసనసభ్యులు ఉగ్ర

**కనిగిరి : గాయత్రి వార్తలు:**

తుఫాన్ ప్రభావంతో ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసాయి. వర్షాల ధాటికి నియోజకవర్గంలోని వాగులు, చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోయి పొంగిపొయినాయి. కనిగిరి మండలంలోని నేలటూరి గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తిస్థాయిలో నిండి అలుగు రోడ్డుపై పారడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గొల్లపల్లి రిజర్వాయర్ ను పరిశీలించి, అలుగు ఉదృతి తగ్గేవరకు ఎవరిని రోడ్డు దాటకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. అదేవిధంగా పునుగోడు చెరువు, తాళ్లూరు, గుడిపాడు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి... ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులను పరిశీలించి, వాహనదారులు వాగును దాటకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం హనుమంతునిపాడు మండలం దాసరిపల్లిలో ఎర్ర వాగు ఉధృతిని పరిశీలించి, స్వయంగా జెసిబి యంత్రాలతో చేపడుతున్న సహాయక చర్యలను ఎమ్మెల్యే పరిశీలించారు. వర్ష ప్రభావంతో నష్టపోయిన బాధితులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తప్పకుండా ఆదుకుంటుందని, ముందస్తు అప్రమత్తతో సీఎం చంద్రబాబు తుఫాన్ దాటికి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారన్నారు. తుఫాను సహాయక చర్యలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నాయకులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. చాలా సంవత్సరాల తర్వాత వాగులు, చెరువులకు నీరు చేరడం శుభ పరిణామం అని అన్నారు.

## తుఫాన్ సహాయక చర్యలపై శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమీక్ష

- అధికారులకు స్పష్టమైన సూచనలు



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 29, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : రంజిత్**

మొంథా తఫాన్ ప్రభావం నేపథ్యంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గారు బుధవారం పురపాలక సంఘ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పురపాలక పరిధిలో చేపట్టిన తుఫాన్ సహాయక చర్యలను సమీక్షించిన ఎమ్మెల్యే, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నీటి నిల్వలు, డ్రైనేజీ వ్యవస్థలు, పారిశుద్ధ్య పనులపై పూర్తి సమీక్ష నిర్వహిస్తూ, తక్షణమే సమస్యలను పరిష్కరించాలని సూచించారు.అలాగే పట్టణ అభివృద్ధి పనుల్లో నాణ్యత, వేగం ఉండాలని, ప్రజా సేవలలో నిర్లక్ష్యం సహించబోమని ఎమ్మెల్యే హెచ్చరించారు. “ప్రజల భద్రత, శుభ్రతే మాకు ప్రాధాన్యత. ప్రతి అధికారులు తమ బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలి,” అని సుధీర్ రెడ్డి గారు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్, ఇంజనీరింగ్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల పక్కన నిలిచిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

**గాయత్రి వార్తలు:**



మొంథా తుఫాన్ ప్రభావంతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని లోతట్టు ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి మంగళవారం అబ్బాభట్లపల్లి అరుంధతి వాడా, ముళ్లపూడి ఎస్టీ కాలనీ, పోలి ఎస్టీ కాలనీలలో పర్యటించి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వర్షం కారణంగా దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. తుఫాన్ కారణంగా పంట నష్టం చవిచూసిన రైతులకు, ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయాన్ని అందించాలని ఆయన కోరారు. గత 15 రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల కాలుషిత నీరు తాగడం కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు.ముళ్లపూడి ఎస్టీ కాలనీ జల దిగ్బంధనంలో చిక్కుకుందని, అక్కడి ప్రజలకు నిత్యావసర సరుకులు పంపించాలని డిమాండ్ చేశారు. గత ఐదు రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయి ప్రజలు త్రాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని విద్యుత్ శాఖను కోరారు.ఈ పర్యటనలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్రి హేమభూషణ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, రైతు విభాగం ప్రధాన కార్యదర్శి వయ్యాల మనోహర్ రెడ్డి, వాలంటీర్ విభాగం అధ్యక్షుడు రంగినేని చెంచయ్య నాయుడు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# తుఫాన్ పునరావస కేంద్రాలలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే ఇంటూరి..

- ముఖ్యమంత్రి ముందుచూపుతోనే తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగాం
- పునరావాస కేంద్రాలలో అందుతున్న సదుపాయాలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే ..
- లోతట్టు ప్రాంతాలలో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసిన అధికారులు...
- తుఫాన్ సహాయ చర్యలు బాగా నిర్వహించిన అధికారులను కూటమి పార్టీ నేతలను అభినందించిన ఎమ్మెల్యే

**కందుకూరు : గాయత్రి వార్తలు:**
మెంథా తుపాన్ కారణంగా కందుకూరు పట్టణంలోని టి ఆర్ ఆర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ మరియు ఉలవపాడు మండలంలోని మన్నేటికోట, కరేడు, చాకిచెర్ల పంచాయతీలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో కందుకూరు శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు ఈరోజు పర్యటించారు..ప్రభుత్వపరంగా కల్పించాల్సిన సౌకర్యాలు అధికారులు కల్పిస్తున్నారా లేదో అని వారిని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని, అవసరమైన మెడిసిన్స్ అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. అలాగే నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు ఏ అవసరం వచ్చిన తక్షణం స్పందించే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.. ముఖ్యంగా ఎలక్ట్రికల్ అధికారులు చాలా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ లేని ప్రాంతాలలో తిరిగి విద్యుత్ పునరుద్ధరణకు తక్షణం చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే తెలియజేశారు.. ప్రజలందరూ పూర్తిగా వర్షాభావం తమ ప్రాంతాల్లో తగ్గిన తర్వాత మాత్రమే తిరిగి తమ సొంత ఇళ్లకు వెళ్లాలని అప్పటివరకు ప్రభుత్వం వారు పునరావాస కేంద్రాలలో అన్ని సదుపాయాలను కల్పిస్తారని ఎమ్మెల్యే తెలియజేశారు..
ముందుగా మన్నేటికోట ఎస్టీ కాలనీ మరియు ఉలవపాడు మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ వెనుక వైపు గల ఎస్టీ కుటుంబాల వారు చిన్నపాటి వర్షాలకే



ఇళ్లు నీట మునుగుతున్నాయని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వారికి సొంత ఇల్లు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకుండా పోయిందని, ఇప్పుడు మాత్రం వారి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు మంచి అనువైన ప్రదేశాన్ని చూడాలని ఎమ్మెల్యేఅధికారులు
ఆదేశించారు.రాష్ట్రంలో అనుభవజ్ఞులైన వారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటే పరిపాలన ఎలా ఉంటుందో రాష్ట్ర ప్రజలకు తెలిసిందని, ముందుగానే తుఫాను తీవ్రతను అంచనా వేసి రాష్ట్ర సచివాలయంలో రియల్ టైమ్ మానిటరింగ్ గవర్నెన్స్ ద్వారా అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ తుఫాను వల్ల జరిగే నష్టాన్ని పూర్తిస్థాయిలో తగ్గించిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దక్కుతుందని, అలాగే ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువ నాయకులు మంత్రివర్యులు నారా లోకేష్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా అధికారులకు సూచనలు చేస్తూ, వారికి పునరావాస కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు కందుకూరు నియోజకవర్గంలో తుఫాన్ నేపథ్యంలో అధికారులు పార్టీ నేతలు అందరూ బాగా పనిచేశారని ఎమ్మెల్యే అభినందించారు..
ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మరియు విద్యుత్ అధికారులు, రెవిన్యూ అధికారులు కూటమి పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు..

# తుఫాన్ కారణంగా ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్







**కనిగిరి : గాయత్రి వార్తలు:**
మొంథా తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజుల నుండి కురిసిన వర్షాల వలన ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని కందుకూరు రోడ్డు, పామూరు బస్టాండ్, ఒంగోలు బస్టాండ్, పాతూరు, శివాలయం, గార్లపేట రోడ్డు తదితర ప్రాంతాల్లో జరుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి గారు మాట్లడుతూ వర్షం వలన మురుగు నీరు రోడ్లపై నీరు రాకుండా గ్యాంగ్ వర్క్ ద్వారా పనులు చేపట్టి కాలువలను శుభ్రం చేయించామన్నారు. పారిశుధ్య, విధ్యుత్, నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు తెలిపారు. తుఫాన్ బాధితుల కోసం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.

# రైతుల పరిస్థితి కూటమి పాలనలో అత్యంత దారుణం చింతామోహన్

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 29, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : రంజిత్**
కూటమి ప్రభుత్వ పాలనలో రైతుల పరిస్థితి దారుణంగా మారిందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతామోహన్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం శ్రీకాళహస్తిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ు "రైతులు అప్పుల్లో కూరుకుపోయి, ఆత్మహత్యలకు సిద్ధమవుతున్న స్థితి ఏర్పడింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.వరి పంట కాలంలో తుపానులు రావడం వల్ల రైతులు భారీ నష్టాలను చవిచూస్తున్నారని పేర్కొన్నారు. "రైతే రాజు అంటారు కానీ, 11 ఏళ్ల ఎన్డీఏ



పాలనలో రైతుల కోసం చేసింది సున్నా. యూపీఏ ప్రభుత్వ కాలంలో 70 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే" అని గుర్తుచేశారు. పరిశ్రమలకు ఇస్తున్న సబ్సిడీలు రైతులకు ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రశ్నించారు.అమెరికా వ్యాపారవేత్తలకు వేల కోట్ల సబ్సిడీలు ఇస్తూ, రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. "రైతు బిడ్డనని చెప్పుకునే సీఎం చంద్రబాబు నాయుడు రైతుల కోసం ఏమి చేశారో చెప్పాలి" అని డిమాండ్ చేశారు. యూపీఏ కాలంలో తిరుపతి లోక్‌సభ పరిధిలో 300 పరిశ్రమలు ఏర్పడి, లక్ష మందికి పైగా యువతకు ఉద్యోగాలు లభించాయని వివరించారు.అలాగే, మన్నవరం బెల్ ఫ్యాక్టరీకి పునాదిరాయి తామే వేశామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. శ్రీకాళహస్తి ఆలయంలో అవినీతి పెరిగిందని, ఆలయ అభివృద్ధి ప్రాంతీయ పార్టీల పాలనలో పూర్తిగా నిలిచిపోయిందని విమర్శించారు. చెప్పులు కౌంటర్, కారు పార్కింగ్, సెల్‌ఫోన్ కౌంటర్లలో కూడా అవినీతి కొనసాగుతోందని పేర్కొన్నారు. చివరగా, నియోజకవర్గంలో 20 వేల ఎకరాల భూములు ఆక్రమించబడి, లక్ష కోట్ల రూపాయల ఆస్తులు నష్టపోయాయని ఆరోపిస్తూ, ఈ భూ ఆక్రమణలపై ముఖ్యమంత్రి తక్షణ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో డాక్టర్ బత్తయ్య నాయుడు, నరేంద్ర నాయుడు, సమీ వుల్లా, కూలి రవి, జనార్ధన్ రెడ్డి, శివయ్య, వెంకటముని తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ముప్పు ప్రాంతాలను పరిశీలించిన సిపిఐ నేత సురేష్ బాబు

**కందుకూరు : గాయత్రి వార్తలు:**



ప్రస్తుతం ముంతా తుఫాను ప్రభావం వల్ల కురుస్తున్న వర్షాలకు కందుకూరు పట్టణ శివారు ప్రాంతాలు జలమలమైనాయి. ఈ సందర్భంగా కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు బుధవారం ఆయా ప్రాంతాలను పరిశీలించి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావం వలన ఉప్పు చెరువు ప్రాంతంలో ఉప్పు చెరువులోని నీరు ఇళ్లల్లోకి రావడంతో కొంతమందిని అధికారులు పునరావాస కేంద్రాలను తరలించడం జరిగిందని అయితే వర్షాలు అధికంగా కురిసినప్పుడు ఇబ్బందులకు గురయ్యే ప్రాంతాలను ముందుగా గుర్తించి చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని ఆయన అన్నారు. ముప్పు ప్రాంతాల నివాసస్థులను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి జరిగిన ఆస్తి నష్టాన్ని సైతం ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉప్పు చెరువు ప్రాంతంలో నివసిస్తున్న అనేకమంది వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని వారిని అధికారులు గుర్తించి సరైన వసతులు కల్పించాలని ఆయన కోరారు. ఆయన వెంట ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద మోహన్ ఉన్నారు.

# తుఫాన్ కారణంగా సహాయక చర్యలు ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి







**పొన్నలూరు : గాయత్రి వార్తలు:**
తుఫాన్ కారణంగా మండలంలోని పొన్నలూరు చెరువు నాగిరెడ్డిపాలెం గొరిసెల ఏరు నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి స్పెషల్ ఆఫీసర్ సువార్త భద్రత చర్యల ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వాగు ప్రవాహాలు ఎక్కువగా ఉండటం వలన కందుకూరుకు వెళ్లే వాహనాలు నిలిపివేయాలని ఆయన అధికారులను ఆదేశాలు జారీ చేయడంతో వెంటనే ప్రజలను ఎవరిని కూడా ఏరు దాటనియోగకుండా తగు సూచనలు తీసుకోవడం జరిగింది. వాగును సందర్శించిన వారిలో తాసిల్దార్ పుల్లారావు, మండల అభివృద్ధి అధికారి సుజాత, ఇరిగేషన్ ఏఈ రవికుమార్, ఆర్ అండ్ బి ఏ. ఈ మాధవరావు, ఎం ఏ ఓ రాము, ఎస్సై అనుక్, సర్పంచ్ కొత్రపాటి మమత, మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబయ్య, పొన్నలూరు చెరువు ప్రెసిడెంట్ మండల ప్రసాదు, మండల నాయకులు కర్ణ కోటిరెడ్డి, కంటు గోపి, సురేష్, పల్లపోతు రమేష్, పంచాయతీ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ఉన్నారు కార్యకర్తలు ఉన్నారు

# రచ్చబండ కార్యక్రమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ

**కందుకూరు : గాయత్రి వార్తలు:**



రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు, మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాలతో. కందుకూరు పట్టణం లోని 26వ వార్డు లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఆ వార్డు లోని ప్రజలకు మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాలను గురించి వివరిస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వారి నుంచి సంతకాలు సేకరించారు. అనంతరం 26వ వార్డ్ అధ్యక్షులుగా వడ్లమాని శేఖర్ ను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ,రాష్ట్ర బూత్ కమిటీ సభ్యులు గణేశం గంగిరెడ్డి,జిల్లా ఇంటలెక్చువల్ అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం, జిల్లా మున్సిపల్ సెక్రెటరీ నగల్ల నారయ్య, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు యారమాల నాగభూషణం, తల్లపనేని గోపి,షేక్ రహీం, కానాల శివప్రసాద్, తన్నీరు కుమార్,తన్నీరు ధరణి,జిల్లెళ్ళమూడి కోటేశ్వరరావు,కుంచాల పృథ్వీ,గుర్రం రఫీ తదితరులు పాల్గొన్నారు.